ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 26.05.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య కాదని, భారతీయ విలువలు, భావోద్వేగాల వ్యక్తీకరణ అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. రైతులు పంటల ఉత్పత్తికి మాత్రమే పరిమితం కాకూడదని, వ్యవసాయంతో పాటు వ్యాపారం చేసినప్పుడు మాత్రమే రైతుల ఆదాయంలో గణనీయమైన మార్పు వస్తుందని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు.

3. దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులను గుర్తించే సమీకృత వ్యాధి సర్వే కార్యకమం ద్వారా కేంద్ర ప్రభుత్వం కోవిడ్ పరిస్థితిని పరిశీలిస్తోంది.

4. నైరుతి రుతుపవనాలు ఈరోజు తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ప్రవేశించాయి. దీని ప్రభావంతో వచ్చే నాలుగు రోజుల్లో రాష్ట్రంలో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం సూచించింది.

**REV. PM-DAHOD**

ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య కాదని, భారతీయ విలువలు, భావోద్వేగాల వ్యక్తీకరణ అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈనాడు 1.4 బిలియన్ల మంది భారతీయులు ఐక్యతతో దేశాన్ని – వికసిత్ భారత్ గా మార్చడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని అన్నారు.

**సౌండ్ బైట్ ... మోదీ**

గుజరాత్ లోని దాహోద్ లో జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ మోదీ... దేశ పురోగతికి అవసరమైన ప్రతీది భారతదేశంలోనే జరగాలనేది ప్రస్తుత డిమాండ్ అని అన్నారు. దేశంలో ఈనాడు ఆధునిక వాహనాలు నడుస్తున్నాయని, దీనికి కారణం మన దేశం అభివృద్ధి చేసిన నూతన సాంకేతికత, యువ శ్రామిక శక్తి అని అన్నారు. భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అవసరమైన ప్రతీ వస్తువు, సాంకేతిక పరిజ్ఞానం దేశంలోనే ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో తయారీ ప్రపంచంలో ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి అన్నారు. ఇంగ్లాండ్, సౌదీ అరేబియా, ఫ్రాన్స్, ఇతర అనేక దేశాల్లో నడుస్తున్న రైళ్లలో భారత్ లో తయారైన విడి భాగాలు ఉన్నాయని, మెక్సికో, స్పెయిన్, జర్మనీ, ఇటలీ, మరికొన్ని దేశాల్లో భారత్ లో తయారై, ఎగుమతి చేసిన అనేక భారీ రైల్వే పరికరాలు, విడి భాగాలు ఉన్నాయని చెప్పారు. మన దేశంలోని MSME లు, ఇతర పరిశ్రమలు అధిక నాణ్యత కలిగిన విడి భాగాలను ఉత్పత్తి చేయడంలో అద్భుతంగా పని చేస్తున్నాయని, అవి ఇప్పుడు ప్రపంచ మార్కెట్లకు చేరుకుంటున్నాయని తెలిపారు.

**సౌండ్ బైట్ ... మోదీ**

2014 మే 26వ తేదిన తాను మొదటిసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని, కోట్లాది మంది భారత ప్రజలు తనను ఆశీర్వదించారని మోదీ గుర్తు చేసుకున్నారు. నరేంద్రమోదీ ఈరోజు గుజరాత్ లో దాదాపు 24 వేల కోట్ల రూపాయలు విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వీటిలో వెరావల్ – అహ్మదాబాద్ మధ్య నడిచే వందే భారత్ ఎక్స్ ప్రెస్, వల్సాద్ – దాహోద్ స్టేషన్ల మధ్య నడిచే ఎక్స్ ప్రెస్ రైళ్లు ఉన్నాయి.

**NSD**

**EVE. MP-VICE PRESIDENT**

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం మొత్తం ఈనాడు ఐక్యంగా నిలిచిందని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు. మన సాయుధ దళాల పరాక్రమాన్ని చూసి దేశం గర్విస్తోందని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదానికి తగిన

గుణపాఠం నేర్పామని అన్నారు.

**బైట్ ... ధన్కడ్**

మధ్యప్రదేశ్ లోని నరసింగ్ పూర్ లో జరిగిన మూడు రోజుల కృషి ఉద్యోగ్ సమ్మేళనం ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ ధన్కడ్... రైతులు పంటల ఉత్పత్తికి మాత్రమే పరిమితం కాకూడదని, వ్యవసాయంతో పాటు వ్యాపారం చేసినప్పుడు మాత్రమే రైతుల ఆదాయంలో గణనీయమైన మార్పు వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీల రూపంలో రైతులకు సహాయం అందిస్తోందని, ఈ మేరకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి అనే పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు.

**NSD**

## BREAK

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**PM-11 YEARS:**

ప్రధానమంత్రి నరేంద్రమోది నేతృత్వంలోని ప్రభుత్వం ఈరోజుతో పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 2014లో ఇదే రోజున భారత ప్రధానమంత్రిగా నరేంద్రమోది ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో మన దేశంలో 30 సంవత్సరాల సంకీర్ణ రాజకీయాల కు అంతం పలుకుతూ ప్రజలు స్పష్టమైన , నిర్ణయాత్మక , తీర్పును ఇవ్వడంతో దేశ ఆధునిక రాజకీయ చరిత్ర ఒక మలుపు తిరిగింది.

**NSD**

**AMIT SHAH-NANDED**

ఉగ్రవాదం, నక్సలిజంపై మోదీ ప్రభుత్వం అచెంచలమైన వైఖరిని కలిగి ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఇటీవల పహల్గామ్ లో ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ పాకిస్తాన్

సరిహద్దుల వెంబడి ఉన్న ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ వేగవంతంగా, నిర్ణయాత్మకంగా ప్రతిస్పందించిందని అమిత్ షా చెప్పారు. ఈరోజు మహారాష్ట్రలోని నాందేడ్ లో జరిగిన బహిరంగ ర్యాలీలో ప్రసంగిస్తూ హోం మంత్రి... ఆపరేషన్ సిందూర్ ద్వారా భారతదేశం – తన ప్రజలపైనా, దేశ సార్వభౌమాధికారంపైనా వచ్చే ఎటువంటి ముప్పుకైనా ధృడంగా స్పందిస్తుందని, ప్రపంచానికి బలమైన సందేశాన్ని పంపించిందని అన్నారు. అమిత్ షా మహారాష్ట్ర పర్యటనలో భాగంగా రేపు మాధవ్ భాగ్ లక్ష్మీ నారాయణ ఆలయం 150వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారు.

**NSD**

**COVID:**

దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులను గుర్తించే సమీకృత వ్యాధి సర్వే కార్యకమం ద్వారా కేంద్ర ప్రభుత్వం కోవిడ్ పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని భారత వైద్య పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహెల్ చెప్పారు. దేశంలో కోవిడ్ కేసులు పెరుగుతున్నా భయపడాల్సిన అవసరం లేదని, వీటి ప్రభావం తక్కువగా ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ బహెల్ మీడియాకు తెలిపారు.

**NSD**

**JAISHANKAR-PAKISTAN**

పాకిస్తాన్ లో ఉగ్రవాద సంస్థలు - నగరాలు, పట్టణాల నుంచి బహిరంగంగానే పని చేస్తున్నాయని భారత విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ ఆరోపించారు. జర్మన్ వార్తా పత్రికకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మంత్రి – పాకిస్తాన్ లో ఉగ్రవాదం అనేది బహిరంగ వ్యాపారమని, దీనికి ఆ దేశ సైన్యం, ప్రభుత్వం మద్దతునిచ్చి ఆర్థిక సహాయం అందిస్తున్నాయని అన్నారు. ఈ ఉగ్రదాడులకు వారు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని భారతదేశం స్పష్టమైన సంకేతాన్ని పంపించిందని చెప్పారు.

**NSD**

**IPL:**

ఐపీఎల్‌లో భాగంగా ఈరోజు పంజాబ్ కింగ్స్ జట్టు, ముంబై ఇండియన్స్ మధ్య జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో మ్యాచ్ జరుగుతుంది . ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. రెండు జట్లు ప్లేఆఫ్స్ లో తమ స్థానాన్ని దక్కించుకున్నప్పటికీ , విజేత జట్టు మొదటి రెండు స్థానాల్లో నిలిచి క్వాలిఫయర్- 1 మ్యాచ్‌లో చోటు దక్కించుకుంటుంది . కాబట్టి ఈ మ్యాచ్ ప్రాముఖ్యతను సంతరించుకుంది.

**NSD**

**WEATHER:**

నైరుతి రుతుపవనాలు తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లోకి ఈరోజు ప్రవేశించాయి. దీని ప్రభావంతో వచ్చే నాలుగు రోజుల్లో రాష్ట్రంలో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం సూచించింది. ఇదే కాలంలో అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయి. వచ్చే ఆరు రోజుల్లో రాష్ట్రంలో ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో రాష్ట్రంలో కొన్ని చోట్ల వర్షం కురిసింది.

**PN**

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

## REV. PM-DAHOD

**Prime Minister Narendra Modi has said that Operation Sindoor is not just a military action, but an expression of Indian values and emotions.** He today, 1.4 billion Indians are united and working tirelessly to make the country a Viksit Bharat. Addressing a rally in Dahod, Gujarat, he said that the demand of the present time is that everything needed for

the country's progress should be made within India. The Prime Minister said that today, modern vehicles are running in the country, and one big reason for this is the new technology and the young workforce that our country has developed. The Prime Minister said, it is the demand of the time that everything required to make India a developed nation is built within the country, and India is moving forward in the world of manufacturing. He said, whether it is producing goods for domestic needs or exporting products made in India to various countries around the world, this growth is continuous. The Prime Minister said, whether it's England, Saudi Arabia, France, or many other countries, the trains running there have parts made in India. In Mexico, Spain, Germany, Italy, and other countries, many large railway equipment and components are manufactured in India and exported. Our various industries, MSMEs, and small-scale industries are doing amazing work by producing many high-quality parts that are now reaching global markets. Mr. Modi also noted that today is May 26, and on the same date in 2014, he took the oath as the Prime Minister for the first time. He said, first, the people of Gujarat blessed me, then crores of Indians blessed me.

The Prime Minister laid the foundation stone and inaugurated multiple development projects worth around 24,000 crore rupees. Apart from this, Mr Modi is also inaugurated various development projects of the Gujarat Government related to rail and other sectors. These include, Vande Bharat Express between Veraval and Ahmedabad & Express train between Valsad and Dahod stations.

**EnC/TV/CB/ADARSH/APARANA/1335 HRS**

**KAH::RZ EP-I 26.05.2025**

**EVE. MP-VICE PRESIDENT**

Vice President Jagdeep Dhankhar said that today the whole country is united against terrorism. The whole country is feeling proud of the valour of our Armed Forces. The whole country is convinced of the lesson taught to terrorism through Operation Sindoor under the leadership of Prime Minister Narendra Modi. Mr Modi has given a direct message to the world from the land of Bihar.

**S/B - VICE PRESIDENT**

The Vice President was addressing the inaugural session of the three-day Krishi Udyog Sammelan in Narsinghpur, Madhya Pradesh today.

Mr. Dhankhar appealed to the farmers that farmers should not limit themselves to production only, because a big change in the income of farmers will come only when they do business along with agriculture.

He further said that the Government of India is helping the farmers a lot, in the form of subsidies. The Prime Minister had started a scheme, Kisan Samman Nidhi, but I would request all the organizations to evaluate how good it would be if the subsidy given to the farmer goes directly to the farmer, and not through someone else, like fertilizer subsidy, it is a huge amount.

He said that farmers probably do not realize that so much help is being given by the Government, but if this money is sent directly to every farmer, then every farmer will get Rs 30,00-35,000 per year.

The Vice President said that the path to a developed India passes through the farmer's field, through the villages and hence I appeal to the farmer that you should not limit yourself to production because due to this the farmer is not able to connect himself to the big economy. The farmer should also participate in the purchase and sale of his produce.

Mr Dhankhar also inaugurated and performed Bhoomi Pujan of 86 construction works worth about Rs 116 crore in Narsinghpur district. The Vice President and Mrs Sudesh Dhankhar also planted saplings under the "Ek Ped Maa Ke Naam" campaign.

Governor Mangubhai Patel and Chief Minister Dr. Mohan Yadav were also present on this occasion.

**<><><><>**

**SANJEEV SHARMA/ BHOPAL/ MAIL 1552 HRS**

**KAH::RZ EP-I**

**26.05.2025**

**AMIT SHAH-NANDED**

Union Home Minister Amit Shah has reiterated the Modi government's unwavering stance on terrorism and Naxalism. Referring to the recent tragic killing of tourists in Pahalgam, Shah highlighted India's swift and decisive response through 'Operation Sindoor', which targeted terrorist bases across the border in Pakistan. Addressing a public rally in Nanded during his Maharashtra tour, he said, the operation sent a strong message to the world that the new India will respond firmly to any threat against its people and sovereignty.

Earlier Union Home Minister unveiled a full-length statue of former Maharashtra Chief Minister Vasantrao Naik. Mr. Shah praised Chief Minister

Devendra Fadnavis for his work in addressing water scarcity in the drought-affected Marathwada region. He assured the public that under the Water Grid Scheme, the region will have adequate water supply within five years.

Shah's Maharashtra visit will continue in Mumbai, where he is scheduled to attend the 150th anniversary celebrations of the Madhavbagh Laxminarayan Temple tomorrow. The event will feature a series of cultural programs to commemorate the historic occasion.

**<><><><>**

**SAMARJIT THAKUR/ CHHATRAPATI SAMBHAJI NAGAR(MAHA.)/ MAIL/ 1746 HRS.**

**KAH EP-I 26.05.2025**

**JAISHANKAR-PAKISTAN**

External Affairs Minister Dr. S Jaishankar has pointed out that terrorist organizations are openly operating from the cities and towns of Pakistan. He said, terrorism is an open business in Pakistan that is supported, financed, and used by the Pakistani military and state. In an interview to a German Newspaper, Dr. Jaishankar said, India has sent a clear signal to the terrorists that price has to be paid by them for carrying out terrorist attacks. On India's retaliatory attacks after the Pahalgam terror attack, External Affairs Minister said, Indian strike was measured, and non-escalating. He said, India showed that India can disable their air defense systems. On the ceasefire between India and Pakistan, Dr. S Jaishankar highlighted that the cessation of firing was agreed between the military commanders of both sides through direct contact. He said, India effectively hit and incapacitated Pakistan's main airbases and air defense system.

**<><><>Bhupendra/1559**

**<u>COVID:</u>**

Director General of the Indian Council of Medical Research Dr. Rajiv Bahl said Union government is monitoring the COVID situation through the Integrated Disease Surveillance Program (IDSP), which tracks COVID cases nationwide. Talking to the media, Dr. Bahl said that there is no cause for panic as of now due to the rising cases of COVID. He said, the severity of these cases remains low. He suggested the people remain vigilant.

**PM - 11 YEARS:**

Prime Minister Narendra Modi has completed eleven years in office today. It was on this day in 2014 Modi had taken oath as the Prime Minister of India. This marked a turning point in country's modern political history as it had ended 30 years era of coalition politics in India with people giving a clear and decisive mandate to BJP. His focus on development, eye for detail and efforts to bring a qualitative difference in the lives of poorest of the poor made Narendra Modi a popular leader across the length and breadth of the country.

**WEATHER:**

Southwest Monsoon has entered some parts of Telangana today. Heavy rain is likely to occur at isolated places in Telangana during the next four days. The Meteorological Centre said in its daily weather report today that light to moderate rain accompanied by gusty winds is likely to occur at isolated places in all districts of the State during the same period. Light to moderate rain is likely to occur in Telangana over the next six days. Rain occurred at a few places over the State during the last 24 hours, the report added.

**IPL:**

In IPL today, Punjab Kings will take on Mumbai Indians at the Sawai Mansingh Stadium in Jaipur. The match will start at 7:30 pm. Although both the teams have secured their spot in the playoffs, the match assumes importance as the winner will take the top two finish and a place in Qualifier-1 match.